# పెండ్లిముచ్చట.

గొల్లకోట సూర్యారావు.

ఒకవూరిలో రామారావను ధనికుండుండెను. అతని రెండవభార్య వసుధ. అతని మొదటిభార్య కుమార్తె సత్యవతి. ఆమె వయస్సు 14 సంవత్సరములు. అంగసౌష్టవ మిప్పుడిప్పుడే వృద్ధికాజొచ్చెను. నీలోత్పలములవంటి కన్నోయి గలిగిన యామె వదనసౌందర్యము ముద్దుల మూటగట్టుచుండెను. బొంబాయిలోను, చెన్నపట్టణములోను తయారుకాబడిన నూనెలను తలకు బట్టించుకొనుచు, జర్మనీదేశపు వింతవింత రంగులను, విలాసముగ ధరియించుచు, బవేరియానుండివచ్చిన తళుకులను వ్రేలాడు జడపొడుగునను యుంటించుకొనుచు తనయొక్క సౌందర్యమును వృద్ధిగా జేయుచు కాలము గడుపుకొనుచుండెను.

రామారావు సత్యవతిని కామేశ్వరరావునకు యిచ్చి వివాహముచేయు నుద్దేశముతో అతను కామేశ్వరరావుని చూచుటకు వెళ్ళెను నానా గుమాసములనుబట్టి యాతని 16 సంవత్సరముల వయస్సు అని చెప్పవచ్చును. ముఖవర్తులమై నవయావన దివ్యతేజోవిరాజితమై మనోహరమగుచుండెను. పాశ్చాత్య నాగరకత ననుసరించి యాతని ముంగురులు సవరింపబడియుండెను. ప్రేమార్ధములై దివ్యకాంతియుతమై యాతని హృదయ నైర్మల్యమునున మాయకతను జాటుచున్న నయనేంద్రియముల కీతజేలనో రెండు గాజుపెంకుల నడ్డముపెట్టుకొనెను. ఆతడొక సన్నని మల్లులాల్చిని ధరించియుండెను. బంగారు బొత్తాములా లాల్చిని ధరించియుండుటచే నవి యాతని వెడదయురముననిలమిలలాడుచుండెను. అతనిభాహ్యవేషమునుబట్టి యుతడొక విద్యార్థియని చెప్పక తప్పదు. రామారావు కామేశ్వరరావు తండ్రితో మాట్లాడివచ్చెను. వసుధ తనభర్తను పెండ్లివిషయములను అడుగుచుండెను.

వ:—మీపుత్రిక వివాహము ఎప్పుడు చేసెదరు.

రా:—అట్లనుచుంటివేల ? నాపుత్రికవివాహము నీకానందదాయకము గద.

వ:—ఎవరిపుత్రిక.

రా:—మనపుత్రికగాదా ?

వ:—లలిత నాపుత్రికెట్లగును ? ఈకలుపుగోలుతనము నావద్ద పనికిరాదు.

రా:—ఇంతకు లలితకు వివాహము చేయుటకు నీకిష్టములేదా ?

వ:—నేను అట్లుఅందున ? ఈమాటలకేమి సరిగా-మీయల్లుని వయసెంత,

రా:—నాయల్లుడేనా ? నీయల్లుడుకాదా ?

వ:—అబ్బ! అడిగిన మాటకు సమాధానము చెప్పరుగద.

రా:—పదునారు సంవత్సరములు.

వ:—సుందరాంగుడేనా ? .

రా:—ఆ-

వ:—నావలెనుండునా.

రా:—ఛీ అట్లుమాటలాడెద వేల ?

వ:—నాప్రశ్న మీకర్థము గానప్పుడు ఏమి చేయగలను ? నావలెనుండునా ? నాకన్న నల్లగనుండునా ? యని యడిగితిని ధనవంతుడేనా ?

రా:—అతని మేనమామ ధనవంతుడు.

వ:—బలే-ఇది యన్నిటికన్నను బాగుగా వున్నది. మేనమామ ధనవంతుడైన అతనికి ఏమి వచ్చును ? మేనమామ ధనముచూచి మీరుపిల్లనిచ్చుచుంటిరా ?

రా:—పూర్తిగ వినకముందె సణిగెద వేల ? పిల్లవాడు చదువుకున్నవాడు-ధనవంతుడు. తెలిసినదా ?

వ:—పిల్లవాడివిషయమే నాకుగావలసినది-ఏమాత్రము ధనముండును.

రా:—సాలున కయిదువందల రాబడిగల భూవసతి.

వ:—గొప్ప భాగ్యవంతుడే ?

రా:—అప్పుడే తాటాకు గట్టకుము పిల్లవానినిజూచిన నీవట్లు మాటలాడవు ?

వ:—పిల్లవానిని జూడని మాట్లాడవని నొక్కిచెప్పుచుంటిరేల ? అతనికన్న యింకొకగొప్పసంబంధము కలదు మీరు చూచిన బాగుండును. అది తప్పక చేయవలెను.

రా:—ఎవరి యువకుడు.

వ:—మీకు తెలియనప్పుడు పేరుచెప్పిన మాత్రము బ్రయోజనమేమి ?

రా:—పేరుచెప్పిన గుర్తించగలను.

వ:—చెప్పినను తెలిసికొనజాలరు.

రా:—చెప్పుట కిష్టములేదనుము.

వ:—మీరు తప్పక చేసెదను అని వాగ్దానముయిచ్చిన చెప్పెదను.

రా:—ఆ-

వ:—మీరు ఆసంబంధము చేయని యెడల మీకు నాకు యింతేయని యతనివద్దనుంచి లేచి నిలబడెను.

"సత్యమను" నొకయువకుడుండెను. అతనికి ముప్పదిరెండు సంవత్సరములు. అతనికి రెండవ వివాహము. సంవత్సరమునకు ఎనిమిదివందలరూపాయల భూవసతి. పుద్యోగి భార్యచనిపోయిఆరు మాసము లయినది. అనిచెప్పి అతనిని నిర్బంధముచేసి వివాహము చేయించెను.

* * * *

ఆమె కాపురమునకు వెళ్ళి యొకసంవత్సరమైనది. తనభర్త వేశ్యాకాంత లోలుడని తెలసికొనెను. సీత, సావిత్రి మున్నగు స్త్రీరత్నములు తమభర్తలను బూజించి, సేవించి, యారాధించి కృతార్థులయ్యారో అట్లనె ఆమెకూడ భర్తను సేవించుచుండెను. తల్లితండ్రులు చేసిన వివాహమునకు విచారించుచుండెను.

భాను డస్తమించుసరికి యామె సంపెంగ, సన్నజాజి మున్నగు పుష్పములను ధరించి, ఆమె వదనమండలమున నీగ వ్రాలినట్లు నల్లనిచుక్కబొట్టు దృగ్గోచరమగుచుండెను. చిలకపట్టు చీరపై తెల్లసిల్కు జాకట్టు ధరియించి శయ్యాగారమున నిలువుటద్దము యొద్ద నిలువబడి తనశృంగారమునకు సౌందర్యమునకు నచ్చెరువందుచు ముంగురుల సవరించుకొనుచు మధ్యమధ్య చేయిమాలుతో తుడుచుకొనుచుండెను.

అప్పుడు గోవిందరావు వస్త్రములను ధరియించి చల్లని పిల్లగాడ్పు లటునిటు గదులుచు హాయిగొల్పు సాయంసమయమున "సత్యము" తనవేశ్యయగు "కాంత" నొద్దకు బయలుదేరిచుండెను. యింతలో భార్యజూచి "యెచ్చటికి ప్రయాణము ?" అని పలుకరించి శయ్యపై గూర్చుని తనభర్తనుగూడ దనప్రక్క గూర్చుండబెట్టుకొనెను. తన యెడమతొడ నాతని కుడికాలుమీద నుంచి తన ముంగురులను సవరించుటకాతని కవకాశమును కలుగజేసెను. సత్యము ఒకచేత దాని ముంగురులను దిద్దుచు రెండవచేతిని దాని మెడమీదుగ దెచ్చి కుడిరొమ్మున జేర్చి సరసముగా మాట్లాడుచుండెను.

స:—ఇప్పుడే వచ్చెదను

స;—తాటిచెట్టు నెక్కితివేలయన దూడ మేతకొరకు "యనినట్లు ఎచ్చటికి వెళ్ళుచుంటిరని యడుగ ఇప్పుడే వత్తునని సమాధానము చెప్పుచుంటిరేమి ? ప్రియురాలగు కాంతవద్దకా

439

స:—ఛీ- ఛీ- ఛీ- కాదు.

స—కాకపోయిన పోనిండు తమతో కొన్ని విషయములు మాట్లాడవలసియున్నది. ఒక పావు గంట కాలమాగగలరా ?

స:—కొంత సేపయిన పిమ్మట మాట్లాడ కూడదా ?

స:—యిప్పుడే మాట్లాడదలంచితిని. కాబట్టి కొంతసేపు నాయందు దయవుంచి వుండవలెను.

స:—ఆ - చెప్పుము.

స:—చెప్పినను మీరు వినరు అయినప్పటికి చెప్పక తప్పదు.

స:—అబ్బ ! ఆసోది యంతయు నెందులకు? చెప్పరాదా ?

స:—చెప్పుచుండగానే త్వరపడెద రేల ? మీరు ప్రతిదినము ఎక్కడికి వెళ్ళుచుంటిరి.

స:—షికారునకు

స:—పిల్లిపాలు త్రాగుచుండగా ఎవరు చూచుట లేదనుకొనుట భావ్యముకాదు. లోకులు కాకులను సామెత తెలిసియుండియుకూడ బొంకెద రేల ? మీరు అట్లుప్రేమించుటతగునా? దాని ప్రేమకుశ్చిత ప్రేమ - ప్రేమయననేమో దానికి తెలిసియున్నగదా ? కృత్రిమ ప్రేమ కృూరమిళితమగు ప్రేమ. నిజమగు ప్రేమకును హీనజాతి కులటయగు వేశ్యలకును చాలా దూరము.

స:—అబ్బ ! యిప్పుడు ఈచదువంతయు అనవసరము. చెప్పదలచినదేమొ చెప్పుము.

స:—చెప్పదలచినదేమున్నది. శతకోటి మాయ వేషముల జూపుచు అస్త్రలాఘవము సేయుచు కనుకట్టుగట్టుచు హేయముగ జీవయాత్రసాగించు "కాంత" యిమ్ములను వలలో వేసుకొనెను.

స:—ఈపిచ్చి దురభిప్రాయమును పోగొట్టుకొనుము. ఇప్పుడే వచ్చెదనని ఆమెను వదలించుకొని పోయెను.

ఆహా ! ఏపవిత్ర దేశమున తమ పాతివ్రత్య మహిమచే మృత్యుదేవతను గూడా ధిక్కరించి జయమొందిన సీలవతు లుద్భవించిరో, ఏపవిత్ర దేశమున పురుషులను కన్నెత్తియైన చూడని పరమపవిత్రులగు పద్మాసనలుండిరని దేశదేశములవారు చెప్పుకొనుచుండిరో, అట్టి భాగ్యవంతమగు భారతదేశమున నాయీకలియుగ నానందోద్యానవనమున కుఠారములగు పణ్యాంగనలుండిరి! యీజాతి [illegible] లనుజూచి యెందరు సుందరులు బొందనబడుచు [illegible]డిరి. యీయపార పారావార ధారుణీతలంబున నెందరు హాయిందవ సుందరీమణులు నిజనాయకు కులధర్మన మపేక్షించి అల్లాడుచుండిరో ! ప్రాణపతులతో నోరార మాటలాడుటకైన నోచుకొన కెందర రవిందాననలు కన్నీరు మున్నీరుగా నేడ్చుచుండిరో యని తలచుచు ఆమె ఆత్మహత్య గావించుకొనెను.

## మాఆవిడ కుక్కపిల్లసరదా

వి. వి. యస్. ఆర్. హనుమంతరావుగారు.

మాఆవిడకి కుక్కపిల్లని పెంచడం అంటే చాలా సరదాగా వుండేది. ఒక కుక్కపిల్లని సంపాదించమని నన్ననేకసార్లు వేడుకొంది. కాని ఉద్యోగం పనిలోందర్లో అస్తమానం వుండడం చేత ఎప్పటికప్పుడు నేనీసంగతే మరచిపోతూ వుండేవాణ్ణి. ఆఫీసునుండి యింటికి వచ్చిన వెంట

440